క్లుప్తంగా

పోలింగ్ బూత్‌ల పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్‌లో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోగల పోలింగ్ బూత్‌ను మండల ఎన్నికల పరిశీలకుడు రత్నాకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ఉన్న పోలింగ్ బూత్‌లోనే వయోజనులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. జూనియర్ అసిస్టెంట్ నవీన్, బీఎల్‌వో యోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

4న మినీ ట్యాంక్‌బండ్ ప్రారంభం

నిజామాబాద్ రూరల్: మండలంలోని కాలూర్ గ్రామంలో నిర్మించిన మినీ ట్యాంక్‌బండ్, స్వామి వివేకానంద విగ్రహాన్ని ఈ నెల 4న రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభిస్తారని నుడా డైరక్టర్ ముస్కె సంతోష్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే మాల కులస్తుల సంఘభవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకులు తరలిరావాలని కోరారు. నాయకులు గంగాధర్, సంతోష్, నారయణ ఉన్నారు.

సమస్యను పరిష్కరించాలి



ఖలీల్‌వాడి: నగరంలోని లలితా మహాల్ వద్ద గల రైల్వేగేట్ తరచూ మూసివేతపై సమస్యను పరిష్కరించాలని తెలుగుదేశం పార్లమెంట్ ఇన్‌చార్జి యాదగౌడ్ పేర్కొన్నారు. రైల్వే అధికారులపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఒత్తిడి పెంచి తెరిపించాలన్నారు. రైల్వేగేట్ వద్ద శనివారం నిర్వహించిన ధర్నాకు ఆయన మద్దతు పలికి మాట్లాడారు. ఎమ్మెల్యే, ఎంపీలు మౌనం దాల్చడం సరికాదన్నారు. రైల్వేగేట్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కోనేరుసాయికుమార్, నాయకులు వినోద్‌కుమార్, పరిరక్షణ సమితి సభ్యులు ఆశోక్, బాబు, రాజు, బాసర్, ఫిరోజ్, ఎజాజ్, మాధవరావు, వివేక్ ఉన్నారు.

కొనసాగుతున్న ఏఎన్‌ఎంల సమ్మె

సుభాష్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య, యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధికారికంగా జీవో ఇచ్చిన తర్వాతే సమ్మె విరమిస్తామని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షులు భాగ్యమ్మ, నాయకులు స్వప్న, శ్రీలేఖ, సుజాత, శశికళ, సరస్వతి, భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతాం



బోధన్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అన్నారు. పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో శనివారం సంఘ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అంజలి మాట్లాడుతూ.. ఈ నెల 5న సంఘం బోధన్ మండల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మోహన్, క్రిష్ణ, ప్రశాంత్, హనుమంత్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్: పట్టణంలోని నిజా షుగర్‌ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 29వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. బకాయి వేతనాలు చెల్లించే వరకు పోరాడుతామని కార్మిక సంఘ నాయకులు అన్నారు. కార్మికులు రమేష్, బాస్కర్, రఘునాథ్, నయీం, నాగేశ్వర్‌రావు తదితరులు కూర్చున్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

నవీపేట: ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై యాదగిరి గౌడ్ హెచ్చరించారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని నాళేశ్వర్, జన్నెపల్లి గ్రామాల నుంచి రాత్రి వేళల్లో ట్రాక్టర్లపై ఇసుక రవాణా అవుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అధ్వానంగా జెడ్పీ గెస్ట్‌హౌజ్ పరిసరాలు

- ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో పచ్చదనం ఎంతో ఆహ్లాదాన్ని పంచుతున్నా, ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యాలయంలో పనుల నిమిత్తం వచ్చిన వారు చెట్ల కింద కాసేపు గడుపుదామనుకుంటే పిచ్చిమొక్కలు పెరగడంతో ఆ వైపు వెళ్లడానికి జంకుతున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోనే ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, క్వాలిటీ కంట్రోలర్, జెడ్పీ అతిథి గృహ కార్యాలయాలున్నాయి. మధ్యాహ్నం భోజనం తర్వాత ఉద్యోగులు సరదాగా చెట్లకిందకు వెళ్లాలంటే, పరిసరాలు అధ్వానంగా ఉండటంతో వెళ్లలేకపోతున్నారు. జెడ్పీలో సంబంధిత అధికారులు కనీసం పర్యవేక్షణ చేసి పిచ్చిమొక్కలు తొలగిస్తే అందంగా మారుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పిచ్చి మొక్కలు తొలగిస్తే బాగుంటుందని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.



జెడ్పీ అతిథిగృహం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

అతిథిగృహం మరమ్మతులెప్పుడో..



ఇటీవల మంత్రి ప్రశాంత్‌రెడ్డి జెడ్పీ అతిథిగృహానికి మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్, జెడ్పీ సీఈవోను ఆదేశించారు. అలాగే కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు సైతం మరమ్మతులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆదేశాలిచ్చి పక్షం రోజులు గడుస్తున్నా కార్యాలయం మరమ్మతులకు నోచుకోవడం లేదు. జెడ్పీ అతిథిగృహం శిథిలావస్థకు చేరకముందే అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యే బాజిరెడ్డికి విన్నవిస్తున్న నాయకులు

జక్రాన్‌పల్లి: ధర్పల్లి మండలంలో ఓ గిరిజన మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన ఎంపీడీవోను అరెస్ట్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం హైదరాబాద్‌లో ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి విన్నవించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రామవత్ మోహన్‌నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్ చౌహాన్, ఏఐబీఎస్‌ఎస్ అధికార ప్రతినిధి గోపాల్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ శివరాం, ధర్పల్లి మండల అధ్యక్షుడు మలావత్ లాల్‌సింగ్ ఉన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి



సేవా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఈవో

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థి దశ నుంచే నైతిక విలువలను పెంపొందించుకుంటూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని డీఈవో దుర్గాప్రసాద్ సూచించారు. మోపాల్‌లోని ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన 'సేవా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవాతత్పరతను అలవర్చుకోవడం గొప్ప విషయమని, ఇందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను అభినందించారు. పాఠశాల చైర్మన్ శమంతరెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం 300 మంది విద్యార్థులు ఇంటి నుంచి మధ్యాహ్న భోజనంతోపాటు అదనంగా ఆహారం, స్నాక్స్, పండ్లు తీసుకొస్తారని తెలిపారు. వాటిని ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు అందజేస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు తీసుకువచ్చిన ఆహార పదార్థాలను ఇతర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వితరణ చేశారు. ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, డీన్ మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీఎం, సీఏలను నియమించాలి



రెంజల్‌లో నిరసన తెలుపుతున్న మహిళలు

రెంజల్(బోధన్): ఏపీఎం, సీఏలను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తు మహిళలు శనివారం రెంజల్‌లోని ఐకేపీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడి పనిచేసిన ఏపీఎం చిన్నయ్య, సీసీ శ్యామలను జిల్లా అధికారులు బదిలీ చేశారని, అప్పటి నుంచి కొత్త వారిని నియమించడం లేదని వాపోయారు. జిల్లా అధికారులు మహిళా సంఘాలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకునాలని కోరారు. సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో సిబ్బందిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైన ప్రక్షాళన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ రమేష్ శనివారం పంపిణీ చేశారు. తూంపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్ చందర్, రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ధర్పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): ధర్పల్లి, మోపాల్, డిచ్‌పల్లి మండలాల్లోని బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పరామర్శించారు. మైలారం గ్రామంలో మాజీ సర్పంచ్ శంకర్ సోదరుడు ఇటీవల మరణించారు. మంచిప్పలో బంగారు లింగం తల్లి, యానంపల్లిలో దాసరి సంతోష్ తండ్రి ఇటీవల మృతిచెందగా, దూస్‌గాం గ్రామంలో జుకటి శబయ్య, సిద్దుల దావీద్ మరణించారు. దీంతో ఆయా కుటుంబాల సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నుడా కార్యాలయంలో నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డిని శనివారం వినాయక్‌నగర్‌లోని దత్తాత్రమం ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పకాయల హరిదాస్, అధ్యక్షుడు ముల్కి రాములు సన్మానించారు. అలాగే ఆలయంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరారు. నుడా చైర్మన్ మాట్లాడుతూ.. ఆలయానికి తన సహాయసహకారాలు ఉంటాయని కమిటీ సభ్యులకు తెలిపారు. ట్రస్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాల పంపిణీ



ధర్పల్లి: మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శనివారం మరియతండాకు చెందిన గిరిజనులకు పోడు భూముల పట్టాలను ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, తహసీల్దార్ మాలతి అందజేశారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలు..



ధర్పల్లి: మండలంలోని హోన్నాజీపేట గ్రామంలో 215 మంది అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారిక శనివారం పంపిణీ చేశారు. సర్పంచ్ భగవాన్‌రెడ్డి, తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో లక్ష్మణ్, ఆర్‌ఐ రవి, హనుమంత్‌రెడ్డి, రాజుపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు



నిజామాబాద్ రూరల్: తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కాట్‌పల్లి నగేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రూరల్ మండలంలోని కొత్తపేట్, ముత్తకుంట, లింగితండా గ్రామాల్లో శనివారం ఆయన 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరన్నారు. లింగితండాలో బీఆర్‌ఎస్ నుంచి సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు దాదాపు రెండు వందల మందితో కాంగ్రెస్ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు గంగారెడ్డి, ఎల్లయ్య, యాదగిరి, అన్వేష్, సుదర్శన్, అంజయ్య, రవిందర్, రవి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ముగిసిన వేదసప్తాహ యజ్ఞం



నిజామాబాద్‌సిటీ: నగరంలోని ఆర్యసమాజ్ ఇందూరు భవనంలో శనివారం వేదసప్తాహ యజ్ఞం ముగిసింది. మహర్షి దయానంద సరస్వతి ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యజ్ఞం నిర్వహించినట్లు సమాజ్ ప్రతినిధులు తెలిపారు. ఆర్యసమాజ్ సలహాదారులు సేర్ల దయానంద్, భాగ్యలక్ష్మి, రాసమల్ల గంగాదర్, రాజు, కరిపె సూర్యప్రకాష్, చౌటి నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్‌సిటీ: నగర శివారులోని బొడ్డెమ్మ చెరువు వద్ద గల గణపతి ఆలయం 13వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ చిలుముల భూషన్‌చారి, అధ్యక్షులు రాజు శర్మ, భక్తులు పాల్గొన్నారు.



సోయాలో సస్యరక్షణ చర్యలు పాటించాలి



బాల్కొండ: సోయా పంటలో సస్యరక్షణ చర్యలను రైతులు సకాలంలో చేపట్టాలని బాల్కొండ ఏవో మహెందర్‌రెడ్డి అన్నా రు. మండలంలోని బోదేపల్లిలో శనివారం ఆయన సోయాబిన్ పంటలను పరిశీలించి, రైతులకు తగు సూచనలు చేశారు. పల్లాకు తెగులు సోకితే ఎసిఫే ట్ 300 గ్రాములు లేదా ట్రిజోఫాస్ 400 మిల్లీలీటర్లు ఎకరానికి రెండు వందల లీటర్ల నీటిలో కలుపుకుని పిచికారి చేయాలన్నారు. తెగులు సోకిన మొక్కలను ఏరిపారేయలన్నారు. పేను నివారణకు అసిపెట్ 300 గ్రాములు లేదా డైమేథియేట్ 400 మిలీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారి చేయాలి. లద్దెపురుగు నివారణ కోసం విషపు ఎరలను తయారు చేసి సాయంత్రం నాలుగు గంటలకు వర్షం లేని రోజు చల్లాలి. క్లోరీ ఫైరిపాస్ 50 ఈసీ 500 ఎంఎల్, 10 కిలోల తవుడు, ఒక కిలో బెల్లం కలిపి విషపు ఎరలను తయారు చేయాలన్నారు.

మహా నేత వైఎస్సార్‌కు ఘన నివాళి





సిరికొండలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. నగరంలో..

సిరికొండ/ఖలీల్‌వాడి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోనిఅన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ నాయకులు శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా వారు వైఎస్సార్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ అందించిన సేవలను కొనియాడారు.



డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో..

అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ మంత్రం

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



16వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ మంత్రమని, సంక్షేమమే మా ధ్యేయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. జిల్లా కేంద్రంలోని 35డివిజన్, 16వ డివిజన్‌లో శనివారం రూ.1కోటీతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని కాలనీ రోడ్లు, అంతర్గత రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. నగరంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయన్నారు. కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, నాయకులు బొబ్బిలి మురళి, మాధని శ్రీధర్, జగన్, చిదుర శ్రీను, నర్సింహ, పరమేశ్వర్, సంపత్, గంగాధర్, అనిత, సురేష్, అనిల్ యాదవ్, రాజు, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వర్ణకారులకు చేయూతనందించాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న స్వర్ణకార సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: కార్పొరేట్ జువెల్లరీ దుకాణాల కారణంగా ఉపాధిని కోల్పోతున్న తమకు ప్రభుత్వం చేయూతనందించాలని స్వర్ణకారులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు నగరంలో ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తంగళ్లపల్లి శ్రీనివాసచారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, ఆత్మహత్య చేసుకున్న స్వర్ణకార కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, అర్హులైన నిరుపేదలకి డబుల్ బెడ్రూం ఇళ్లు, వృత్తి పెన్షన్, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. నాయకులు మేగాజీ ప్రసాద్‌చారి, సేవర్తి శ్రీనివాసచారి, బందనకంటి నరసింహాచారి, పెందోట అనిల్‌చారి, గన్నారం హరిప్రసాద్‌చారి, కన్నపురం శ్రీనివాసచారి, సతీష్‌చారి, చిలుముల గిరిధర్‌చారి, మోహనచారి తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో డీఎల్‌పీవో విచారణ

సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీలో అవకతవకలు జరిగాయని కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు శనివారం విచారణ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన యువకులతో డీఎల్‌పీవో మాట్లాడారు. జీపీ రికార్డులను ఆయన స్వాధీనం చేసుకొని వెంట తీసుకెళ్లారు. రికార్డులను పరిశీలించి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని ఆయన తెలిపారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	25	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	15	30	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	30	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 10.05,1.15,4.25 7.40,10.45
స్క్రీన్-2	బెదురులంక (తెలుగు) - 10.40 ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 4.30 బాయ్స్ హాస్టల్(తెలుగు)- 7.30 జైలర్(తెలుగు)-10.30
స్క్రీన్-3	జైలర్(తెలుగు)-1.20,7.30 బెదురులంక-2012(తెలుగు)- 4.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 12.00,3.25,6.50, 10.15
స్క్రీన్-2	గదర్-2(హిందీ)- 11.00,2.30 ఖుషి(తెలుగు)- 6.05,9.30
స్క్రీన్-3	జైలర్ (తెలుగు) - 10.35, 7.00 ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 2.00 ది టీనేజ్‌మాట్-2డీ(ఇంగ్లీష్)-4.35 బెదురులంక-2012(తెలుగు)- 10.25
స్క్రీన్-4	బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30 ఆర్(తెలుగు)-4.35 డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30 గదర్-2 (హిందీ) - 10.30
దేవి	ఖుషి
నటరాజ్	బెదురులంక (తెలుగు)
లలితామహల్	గుడంబా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)